శంభో మహాదేవ

# శ్రీ విజయనామ సంవత్సర శుభ ముహూర్తాలు

## 2013 - 2014

ఈ సంవత్సరం ముహూర్తాలు నిర్ణయించడానికి గ్రహగతులు అనుకూలంగా లేవు. మొత్తం మీద మూఢమి, గ్రహణాలు, కర్తరి, నెలపొడుపు, గ్రహగతులు బాగా లేకపోవుట మొత్తం వెరసి శుభముహూర్తాలు నిర్ణయించడం కష్టంగా ఉంది. నా పరిజ్ఞానం సహకరించిన మేరకు కొన్ని ముహూర్తాలు వ్రాయుచున్నాను. ఇవి సంపూర్ణ శుభముహూర్తాలుగా భావించవద్దు. స్థానిక పండితులు, మీ ఇంటి పురోహితుని సలహాలతో శుభకార్యాలు చేయండి. నేను వ్రాసిన ముహూర్తాన్నే నమ్ముకోవద్దు.

శ్రీ విజయనామ సంవత్సరము చైత్రమాసములో మౌఢ్యమి ఉన్న కారణం చేత ముహూర్తాలు లేవు. శుక్రమౌఢ్యమి శ్రీ నందననామ సంవత్సరం 22.02.2013 శుక్రవారం నుండి శ్రీ విజయనామ సంవత్సరము 23.04.2013 మంగళవారం వరకు ఉన్నది కావున ముహూర్తాలు లేవు.

### వైశాఖ మాసము

**2013 - మే - 12** **ఆదివారం** వైశాఖ శుద్ధ విదియ, రోహిణి నక్షత్రం, వృషభలగ్నం, ఉ.6.46 ని॥లకు నామకరణం, అన్నప్రాశన, ఉపనయనం, కర్కాటకలగ్నం ఉ.10.22 ని॥లకు డోలారోహణం, క్రయ విక్రయాదులకు.

**2013 - మే - 15** **బుధవారం** వైశాఖ శుద్ధ పంచమి, పునర్వసు నక్షత్రం, కర్కాటకలగ్నం ఉ.11.33 ని॥లకు నూతన విద్యారంభం, వివాహం, గృహప్రవేశం, ఉపనయనం.

**2013 - మే - 20** **సోమవారం** వైశాఖ శుద్ధ దశమి, ఉత్తరా నక్షత్రం, కర్కాటక లగ్నం ఉ.10.10 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం.

**2013 - మే - 23** **గురువారం** వైశాఖ శుద్ధ త్రయోదశి, స్వాతి నక్షత్రం, కర్కాటకలగ్నం, ఉ.10.43 ని॥లకు గృహ ప్రవేశం, ఉపనయనం, వివాహం.

**2013 - మే - 27** **సోమవారం** వైశాఖ బహుళ తదియ, మూల నక్షత్రం ఉ.9.15 ని॥లకు నూతన విద్యారంభం, గృహ ప్రవేశం, క్రయ విక్రయాదులకు, ఉపనయనం.

**2013 - జూన్ - 02** **ఆదివారం** వైశాఖ బహుళ దశమి, ఉత్తరాభాద్ర నక్షత్రం, సింహ లగ్నం, ఉ.11.55 ని॥లకు గృహప్రవేశం, వివాహం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

**శ్రీ విజయనామ సంవత్సరము జ్యేష్ఠమాసములో మౌఢ్యమి ఉన్న కారణం చేత ముహూర్తాలు లేవు. గురుమౌఢ్యమి. (05.06.2013 బుధవారం నుండి శ్రీ విజయనామ సంవత్సరము 04.07.2013 గురువారం వరకు గురుమౌఢ్యమి, తదుపరి ఆషాఢమాసం) ముహూర్తాలు లేవు.**

### శ్రావణ మాసము

**2013 - ఆగస్టు - 10** **శనివారం** శ్రావణ శుద్ధ చవితి, ఉత్తరా నక్షత్రం వృశ్చిక లగ్నం, మ. 12.40 ని॥లకు డోలారోహణ, క్రయ విక్రయాదులకు.

**2013 - ఆగస్టు - 11** **ఆదివారం** శ్రావణ శుద్ధ పంచమి, హస్త నక్షత్రం, వృశ్చికలగ్నం, ఉ.8.10 ని॥లకు అన్నప్రాశన. డోలారోహణ, అక్షరాభ్యాసం.

**2013 - ఆగస్టు - 18** **ఆదివారం** శ్రావణ శుద్ధ ద్వాదశి, పూర్వాషాఢ నక్షత్రం. సింహలగ్నం, ఉ.7.01 ని॥లకు గృహప్రవేశం, వివాహం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

**2013 - ఆగస్టు - 19** **సోమవారం** శ్రావణ శుద్ధ త్రయోదశి, ఉత్తరాషాఢ నక్షత్రం, సింహలగ్నం, ఉ.6.04 ని॥లకు ఉపనయనం, నూతన విద్యారంభం, అన్నప్రాశన, గృహప్రవేశం.

**2013 - ఆగస్టు - 23** **శుక్రవారం** శ్రావణ బహుళ తదియ, పూర్వాభాద్ర నక్షత్రం. సింహలగ్నం ఉ.7.15 ని॥లకు ఉపనయనం, వివాహం, నూతన వ్యాపారాదులకు.

**2013 - ఆగస్టు - 25** **ఆదివారం** శ్రావణ బహుళ పంచమి, అశ్విని నక్షత్రం, సింహలగ్నం ఉ.7.48 ని॥లకు వివాహం, ఉపనయనం, విద్యారంభం, నూతన వ్యాపారాదులకు.

దుష్టుడిని ఎదిరించడం కన్నా దూరంగా ఉండటం మేలు.

mulugu.com

**2013 – ఆగస్టు – 26 సోమవారం** శ్రావణ బహుళ షష్ఠి, అశ్విని నక్షత్రం, సింహలగ్నం ఉ.6.10 ని॥లకు నూతన విద్యారంభం, ఉపనయనం, కేశఖండన, నూతన వ్యాపారాదులకు, అన్నప్రాశన.

**భాద్రపదమాసము**

**2013 – సెప్టెంబరు 12 గురువారం** భాద్రపద శుద్ధ సప్తమి, అనూరాధ నక్షత్రం, సింహలగ్నం, తె.5.10 ని॥లకు నూతన వ్యాపారాదులకు, ఉపనయనం, వివాహం, నూతన విద్యారంభం.

**2013 – సెప్టెంబరు 15 ఆదివారం** భాద్రపద శుద్ధ ఏకాదశి, ఉత్తరాషాఢ నక్షత్రం, సింహ లగ్నం, తె. 4.45 ని॥లకు గృహప్రవేశం, ఉపనయనం, అక్షరాభ్యాసం, నూతన వ్యాపారాదులకు.

**2013 – సెప్టెంబరు 16 సోమవారం** భాద్రపద శుద్ధ ద్వాదశి, శ్రవణ నక్షత్రం, తులాలగ్నం, ఉ.9.35 ని॥లకు గృహప్రవేశం, ఉపనయనం, నూతన విద్యారంభం.

**2013 – సెప్టెంబరు 18 బుధవారం** భాద్రపద శుద్ధ చతుర్దశి, శతభిష నక్షత్రం, సింహలగ్నం, ఉ. 6.15 ని॥లకు అక్షరాభ్యాసం గృహప్రవేశం, వివాహం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

**ఆశ్వీయుజ మాసము**

**2013 – అక్టోబరు – 09 బుధవారం** ఆశ్వీయుజ శుద్ధ పంచమి, అనురాధ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.11.07 ని॥లకు అక్షరాభ్యాసం, అన్నప్రాశన, వ్యాపారాదులకు.

**2013 – అక్టోబరు – 10 గురువారం** ఆశ్వీయుజ శుద్ధషష్ఠి, జ్యేష్ఠనక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.23 ని॥లకు వివాహము.

**2013 – అక్టోబరు – 11 శుక్రవారం** ఆశ్వీయుజ శుద్ధ సప్తమి, మూల నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.8.15 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం.

**2013 – అక్టోబరు – 16 బుధవారం** ఆశ్వీయుజ శుద్ధ త్రయోదశి, పూర్వాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.55 ని॥లకు వివాహము, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, నూతన వ్యాపారాదులకు, దేవతా ప్రతిష్ఠలకు, సర్వశుభాలకు.

**2013 – అక్టోబరు – 23 బుధవారం** ఆశ్వీయుజ బహుళ చవితి, రోహిణి నక్షత్రం, తులాలగ్నం, ఉ.7.01 ని॥లకు ఉపనయనం, అక్షరాభ్యాసం.

**2013 – అక్టోబరు – 25 శుక్రవారం** ఆశ్వీయుజ బహుళ షష్ఠి, ఆరుద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.10 ని॥లకు అక్షరాభ్యాసం, ఉపనయనం, నూతన వ్యాపారాదులకు.

**కార్తీక మాసము**

**2013 – నవంబరు – 08 శుక్రవారం** కార్తీక శుద్ధ షష్ఠి, పూర్వాషాఢ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ. 9.34 ని॥లకు వివాహం, అక్షరాభ్యాసం, ఉపనయనం.

**2013 – నవంబరు – 13 బుధవారం** కార్తీక శుద్ధ ఏకాదశి, పూర్వాభాద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.45 ని॥లకు వివాహం, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, దేవతాప్రతిష్ఠలు.

**2013 – నవంబరు – 15 శుక్రవారం** కార్తీక శుద్ధ త్రయోదశి, రేవతి నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.15 ని॥లకు వివాహము, ఉపనయనము.

**2013 – నవంబరు – 18 సోమవారం** కార్తీక బహుళ పాడ్యమి, కృత్తిక నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ. 9.10 ని॥లకు ఉపనయనం, గృహప్రవేశం, నూతన వ్యాపారాదులకు.

**2013 – నవంబరు – 24 ఆదివారం** కార్తీక బహుళ షష్ఠి, ఆశ్లేష నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.05 ని॥లకు వివాహము, గృహప్రవేశము, అక్షరాభ్యాసం, నూతన వ్యాపారాదులకు.

**2013 – నవంబరు – 28 గురువారం** కార్తీక బహుళ దశమి, ఉత్తర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.10.03 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వ్యాపారాదులకు, గృహప్రవేశము.



mulugu.com

## మార్గశిర మాసము

**2013 - డిసెంబరు - 08 ఆదివారం** మార్గశిర శుద్ధ షష్ఠి ధనిష్ఠ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.40 ని॥లకు వివాహము, గృహ ప్రవేశములకు.

**2013 - డిసెంబరు - 09 సోమవారం** మార్గశిర శుద్ధ సప్తమి, శతభిష నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.55 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2013 - డిసెంబరు - 13 శుక్రవారం** మార్గశిర శుద్ధ ఏకాదశి, అశ్విని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ. 8.03 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, దేవతా ప్రతిష్ఠలు, ఉపనయనము.

**2013 - డిసెంబరు - 16 సోమవారం** మార్గశిర శుద్ధ చతుర్దశి,రోహిణి నక్షత్రము, ధనుర్లగ్నం, ఉ.7.15 ని॥లకు వివాహము, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, దేవతాప్రతిష్ఠలు.

**2013 - డిసెంబరు - 18 బుధవారం** మార్గశిర బహుళ పాడ్యమి, ఆరుద్ర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.00 ని॥లకు వివాహము, అన్నప్రాశన, అక్షరాభ్యాసం, ఉపనయనము.

**2013 - డిసెంబరు - 19 గురువారం** మార్గశిర బహుళ విదియ, పునర్వసు నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.10 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2013 - డిసెంబరు - 23 సోమవారం** మార్గశిర బహుళ షష్ఠి, మఖ నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.7.24 ని॥లకు ఉపనయనం, అక్షరాభ్యాసం, గృహప్రవేశం.

**2013 - డిసెంబరు - 26 బుధవారం** మార్గశిర శుద్ధ త్రయోదశి, రోహిణి నక్షత్రం, కుంభలగ్నము, ఉ.10.30 ని॥లకు అన్న ప్రాశన, అక్షరాభ్యాసం, వివాహం, శుభకార్యాలకు.

**పుష్యమాసము-శూన్యమాసము ముహూర్తాలు ఉండవు.**

## మాఘమాసము

**2014 - ఫిబ్రవరి - 06 గురువారం** మాఘ శుద్ధ సప్తమి, ఉత్తరాభాద్ర నక్షత్రం, మీనలగ్నము, ఉ.9.05 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, శుభకార్యచర్యలకు. కన్యలగ్నము రా.9.01 ని॥లకు వివాహము, గృహప్రవేశము.

**2014 - ఫిబ్రవరి - 09 ఆదివారం** మాఘశుద్ధ దశమి, రోహిణి నక్షత్రము, మీనలగ్నము, ఉ.9.05 ని॥లకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం, వివాహము.

**2014 - ఫిబ్రవరి - 10 సోమవారం** మాఘ శుద్ధ ఏకాదశి, మృగశిర నక్షత్రం, మీనలగ్నం, ఉ.9.05 ని॥లకు గృహప్రవేశము, నూతన వ్యాపారాదులకు, ఉపనయనం.

**2014 - ఫిబ్రవరి - 17 సోమవారం** మాఘ బహుళ తదియ, ఉత్తర నక్షత్రం, మీనలగ్నం,ఉ.8.40 ని॥లకు అక్షరాభ్యాసం, నూతన వ్యాపారాదులకు, ఉపనయనం.

**2014- ఫిబ్రవరి - 21 శుక్రవారం** మాఘ బహుళ షష్ఠి, స్వాతి నక్షత్రం, మీన లగ్నం, 8.41 ని॥లకు ఉపనయనం, నూతన వ్యాపారాదులకు, అక్షరాభ్యాసం.

## ఫాల్గుణ మాసము

**2014 - మార్చి - 07 శుక్రవారం** ఫాల్గుణ శుద్ధ సప్తమి, కృత్తిక నక్షత్రం, మీనలగ్నం ఉ.7.10 ని॥లకు ఉపనయనం, వివాహం, నూతన వ్యాపారాదులకు.

**2014 - మార్చి - 12 బుధవారం** ఫాల్గుణ శుద్ధ ఏకాదశి, పుష్యమి నక్షత్రం, మీనలగ్నం, ఉ.7.10 ని॥లకు అక్షరాభ్యాసం, ఉపనయనం, వివాహం, నూతన వ్యాపారాదులకు.

**2014 - మార్చి - 14 శుక్రవారం** ఫాల్గుణ శుద్ధ త్రయోదశి, ఆశ్లేష నక్షత్రం, మీనలగ్నం, ఉ.7.14 ని॥లకు వివాహం, అక్షరాభ్యాసం, ఉపనయనం. నూతన వ్యాపారాదులకు.

ఎంతటి ప్రయోజనమున్నా దుర్జనులను ఆశ్రయించకూడదు.

mulugu.com

**శంభో మహాదేవ**

# నవనాయక ఫలితాలు

**1. రాజు-గురువు :-** రాజ్యాధిపత్యం గురువుకు రావడం మంచిదే. పరిపాలనాపరంగా నూతన సంస్కరణలు అమలులోకి వస్తాయి. బంగారు అధికంగా పెరుగుతుంది. ఆధ్యాత్మిక చింతన ప్రజల్లో ఎక్కువగుతుంది. స్వామీజీలు, ప్రబోధకుల ప్రాధాన్యత పెరుగుతుంది. ఆధునిక విజ్ఞానాన్ని దుర్వినియోగం చేసేవాళ్ళు అధిక మగుతారు. మానవ మేధస్సు మానవునికే శత్రువుగా తయారవుతుంది. కందిపప్పు ధర పెరుగుతుంది. విద్యా, వ్యాపారం అన్ని హద్దులు దాటి పోతాయి. సామాన్యుడు చదువుకొనడం కష్టమగుతుంది. పుస్తకాలు, గ్రంథాలు గతంలో కన్నా అధిక ధర కలిగి ఉంటాయి. ఆధిపత్యపోరు పెరుగుతుంది. రాజకీయాల్లో వెన్నుపోట్లు-నమ్మక ద్రోహాలు అధికమగుతారు. అధికారం కోసం రాజకీయం దిగజారుతుంది. వైట్ కాలర్ నేరాలు అధికమగుతాయి. దేశ ఆర్థిక వ్యవస్థ వెనుకంజలో ఉంటుంది. ప్రభుత్వం విధించే పన్నులు, నిబంధనలు, నిర్ణయాలు ప్రజల నడ్డివిరుస్తాయి. డబ్బుకు అమ్ముడుపోనిది ఏదీలేదని కొన్ని సంఘటనలు నిరూపిస్తాయి. ప్రజల్లో దాన గుణం పెరుగుతుంది. అన్నదాన సత్రాలు కళకళలాడుతూ ఉంటాయి. దేవాలయాల్లో వేదఘోష వర్ధిల్లుతుంది. దేవాలయాల్లో అవినీతిని ప్రభుత్వం సమర్ధవంతంగా అరికడుతుంది. మతమార్పిడులు, కులాంతర వివాహాలు ప్రధాన ప్రస్తావనాంశాలవుతాయి. ప్రజల ధోరణిలో, ఆలోచనా విధానంలో మార్పు వస్తుంది. భూమి లోపల పండే దుంపకూరలు అధిక ధర కలిగి ఉంటాయి. పేద, మధ్యతరగతి విద్యార్థులు, గ్రామీణ ప్రాంత విద్యార్థినీ, విద్యార్థులు చదువులో అఖండ ఖ్యాతి సాధించి, చదువుకు కుల, మత భేదాలు లేవని నిరూపిస్తారు. పండితులు, కళాకారులు ఆదరింపబడతారు. మేధావుల సేవలు సమాజానికి కొండంత అండగా నిలుస్తాయి. ఆస్తికులకు, నిత్యపూజలు చేసే వారికి, నిజమైన సమాజ సేవ చేసేవారికి రోజులు బాగుంటాయి. అధికారులలో, రాజకీయనాయకులలో ఆధిపత్య పోరు పెరుగుతుంది. ఎవరికి వారే స్వతంత్రంగా వ్యవహరిస్తారు. పై వాళ్ళ ఉత్తర్వులను లెక్కచేయరు. అధికారులలో ధిక్కార ధోరణి పెరుగుతుంది. దేశంలో, రాష్ట్రంలో అధికార మార్పులు జరుగుతాయి. చాలా విషయాల్లో న్యాయ వ్యవస్థ జోక్యం అధికం అవుతుంది. సమాజం దశా-దిశా నిర్దేశంలో న్యాయ వ్యవస్థ ప్రధానమైన పాత్ర పోషిస్తుంది.



mulugu.com

**2. మంత్రి- రవి :-** క్షత్రియ గ్రహానికి మంత్రిత్వం రావడం మంచిది కాదు. పరిపాలన నియంతృత్వంగా ఉంటుంది. ప్రజల అభిప్రాయాలను, ఉద్యమాలను, నిరసనలను ప్రభుత్వం పట్టించుకోదు. ధనికులను వదిలి పెట్టి సామాన్యుల మీద, మధ్యతరగతి ప్రజల మీద రకరకాలుగా ఆర్థిక భారం, పన్నుల భారం మోపుతారు. అసలు ప్రభుత్వం ఉందా! లేక అత్యవసర పరిస్థితి నడుస్తుందా! అనే విధంగా కాలం ఉంటుంది. రైతుల బాధలు వినేవాళ్ళే తప్ప, వారి కష్టాలు తీర్చేవారు ఎవ్వరూ ఉండరు. సామాన్య ప్రజల ఆరోగ్యం గాలిలో దీపమే! రకరకాల రోగాలకు, వైరస్‌లకు తగిన మందులు కనుగొనబడతాయి. ఎండాకాలం తీవ్రంగా ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాలు, భూకంపాలు సంభవిస్తాయి. అధికారులకు, మంత్రులకు మధ్య సయోధ్య వాతావరణం ఉండదు. గోధుమల ధర పెరుగుతుంది. వాడకం అధికమగుతుంది. కఠినమైన చట్టాలు దేశద్రోహులను శిక్షిస్తాయి. చట్టం ముందు అందరూ సమానమేనని కొన్ని సంఘటనలు ఋజువు చేస్తాయి. అదేవిధంగా తప్పించుకుపోయే ఘరానా దొంగలు ఎక్కువగానే ఉంటారు. నిజం మాట్లాడే వాడు అందరికీ శత్రువవుతాడు. గూఢచారి సంస్థల వైఫల్యాలు ఎక్కువగుతాయి. కార్మికుల కష్టాలు పెరుగుతాయి. సామాజిక న్యాయానికి గండిపడుతుంది. ప్రాంతీయ విభేదాలు అధికమగుతాయి.



**3. సేనాధిపతి- శని :-** రక్షణ వ్యవస్థ పదిలంగా, పటిష్టంగా ఉంటుంది. రక్షణ వ్యవస్థకు అనుసంధానమైన సంస్థలు పటిష్టంగా ఉంటాయి. సరిహద్దులలో ఉద్రిక్త వాతావరణం నెలకొంటుంది. రక్షణ శాఖ బడ్జెట్ అధికమవుతుంది. విపత్తులు సంభవినప్పుడు సైన్యం ప్రశంసనీయమైన పాత్రపోషిస్తుంది. దేశ రహస్యాలు గుప్తంగా ఉంటాయి. కొన్ని సందర్భాలలో దీని గురించి విమర్శలు వచ్చినా అవి ఎంచదగినవి కావు. రక్షణ వ్యవస్థ గురించి మరింతగా విశ్లేషించి వ్రాయడం జ్యోతిష్య శాస్త్ర సూత్రాలకు-ధర్మశాస్త్ర నిబంధనలకు విరుద్ధమే. త్రివిధ దళాలు బలంగా ఉంటాయి. ప్రపంచంలో పటిష్ఠమైన పై వ్యవస్థలలో మనది కూడా ఒకటి. అవసరమైతే దీటుగా సమాధానం చెప్పగల స్థితిలో మనదేశ రక్షణ వ్యవస్థ బలంగా ఉంటుంది.



**పాలలో నెయ్యిదాగినట్లు అందరిలోనూ దైవం ప్రకాశిస్తోంది.**

**4. సస్యాధిపతి– కుజుడు :–** క్షత్రియ గ్రహమైన కుజునకు సస్యాధిపత్యం రావడం శుభకరం కాదు. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అధిక ధర కలిగి ఉంటాయి. ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ అధికమవుతుంది. కందులు,మిరపకాయలు,పత్తి,పొగాకు,వడ్లు బాగా పండుతాయి. ఉత్పత్తి పెరుగుతుంది. ధరలు కూడా అధికంగా ఉంటాయి. గోబ్రాహ్మణ దైవమాన్యాలు బాగుంటాయి. అవకతవకలు లెక్కలలో చోటు చేసుకుంటాయి. వ్యవసాయం చేయడం సాహసకృత్యంగా మారుతుంది. ఎర్రరేగడి భూములు బాగా పండుతాయి. వ్యవసాయం చేయడానికి ఎంతకష్టపడాల్సి ఉంటుందో! ఫలితం తెచ్చుకోవడానికి కూడా అంతే కష్టపడవలసి ఉంటుంది. ఎర్రచందనం స్మగ్లింగ్ అధికమవుతుంది. మాఫియాలు,గూండాలు, పెద్ద మనుషుల ఎర్రచందనం స్మగ్లింగ్‌లో ప్రధాన పాత్ర పోషిస్తారు. వర్షపాతం సామాన్యం.



**5. ధాన్యాధిపతి– చంద్రుడు :–** ధాన్యం పరమార్థం ప్రజలకు అందదు. ధాన్యం ఉత్పత్తి కొంత తగ్గుతుంది. అనారోగ్యకరమైన ఆహార పదార్థాలు ఆదరించబడతాయి. కలుషిత పానీయాలు, ఆహారపదార్థాలు సమాజంలో విశృంఖలంగా ప్రజలలో చలామణీ అవుతాయి. దుంపకూరలు, ఉల్లి,వెల్లుల్లి, క్యాబేజీ, క్యారెట్, వేరుశనగ, జీడిపప్పు, సుగంధద్రవ్యాలు, మెంతులు,ధనియాలు, కందిపప్పు, పెసరపప్పు, మిరియాలు, గోంగూర, మామిడి, నువ్వులనూనె అన్ని రకాల నూనెలు, పూజా ద్రవ్యాలు, కొబ్బరి కాయలు అధిక ధర కలిగి ఉంటాయి. అన్నదాన సత్రాలు కళకళలాడుతూ ఉంటాయి. నిత్యావసర వస్తువులు అధిక ధర కలిగి ఉంటాయి. ధనికులు, వ్యాపారస్తులు ధరలు నిర్ణయిస్తారు. ప్రభుత్వం ప్రేక్షక పాత్ర పోషించి నిర్వీర్యమవుతుంది. ధనవంతుడిదే రాజ్యమన్న విషయం మరోసారి ఋజువగుతుంది. వంటచెరకు, కిరోసిన్, గ్యాస్ సిలెండర్లు ప్రజలకు అందుబాటులో ఉండవు.



**6. అర్ఘ్యాధిపతి – శని :–** నల్లని వస్త్రములు, నలుపు రంగుల వినియోగం అధిగమగుతుంది. అలంకార సామాగ్రిలో కూడా నలుపురంగుకు అగ్రస్థానం వహిస్తుంది. నల్లరేగడి భూములు అధిక ధర కలిగి ఉంటాయి. నల్లరేగడి భూములు కూడా బాగా పండుతాయి. నువ్వుల నూనె ధర పెరుగుతుంది. డీజిల్, పెట్రోల్ వినియోగం అధికమగుతుంది. సామాన్యుడి జీవితం పెనుభారం అవుతుంది. ప్రాంతీయ పార్టీల ఉద్యమాలు సఫలం అవుతాయి. నిర్జనారణ్యములందు అధిక వర్షపాతం, సముద్ర గర్భ అగ్నిపర్వతములు విస్ఫోటనం చెందుతాయి. సముద్రంలో ఏర్పడే అల్లకల్లోలాల వల్ల విశేషమైనటువంటి ధన,ప్రాణ నష్టం ఏర్పడుతుంది. సముద్ర మధ్య దీవులకు ప్రతికూల కాలము. కళింగ, కౌసల్య మగధ, బర్బర, తమిళ సౌరాష్ట్ర, మరాఠ మేరు పర్వత ప్రాంతములకు హిమాలయ పర్వత ఆవలి ప్రాంతములకు, నేపాల్, చైనా,గాంధార దేశమునకు, జంబూ ద్వీపానికి, ప్రతికూల కాలము, అరిష్ట సంఘటనలు సంభవం.



**7. మేఘాధిపతి – శని :–** వాతావరణం అస్తవ్యస్తంగా ఉంటుంది. పట్టణాలలో మేఘాలు బాగా వర్షిస్తాయి. వర్షపాతం భయం గొలుపుతుంది. పిడుగుపాటు ధ్వనులతో దిక్కులు పిక్కటిల్లుతాయి. ఆకాశంలో మేఘాలు పిడుగులు కురిపిస్తాయి. జననష్టం సంభవిస్తుంది. పశు సంతతిని జాగ్రత్తగా రక్షించుకోవాలి. చలితో కూడిన ఈదురు గాలులు, వడగాల్పులు సంభవిస్తాయి. ప్రకృతి భయంకరమైన విలయతాండవం చేస్తుంది.



**8. రసాధిపతి– గురువు :–** మంచికి ఉపయోగపడాల్సిన వస్తువులు, రససంబంధమైన సామాగ్రి నేరస్తులకు ఆయుధాలుగా ఉపకరణాలుగా మారతాయి. సమాజంలో గౌరవనీయమైన స్థానాలలో ఉన్నవారు పొరపాట్లు చేసి, ధనవ్యామోహంతో నేరస్తులుగా మారుతారు. కంచే చేనును మేస్తుంది. సమాజంలో స్త్రీల మీద అత్యాచారాలు ఇంకా అధికం అవుతాయి. వివిధ రకాల పుష్పజాతులు వృద్ధి చెందుతాయి. మామిడి,దానిమ్మ లాంటి మొదలైన మధుర ఫలాల అభివృద్ధితో పాటు, విషాముష్టి చెట్లు, గంజాయి మొక్కలు, మాదక ద్రవ్యాలు కూడా వృద్ధి చెందుతాయి. గోశాలల అభివృద్ధి, తులసీ వనాల అభివృద్ధి బాగుంటుంది. ప్రజలలో ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దొంగస్వామీజీల ఆగడాలకు అంతు ఉండదు.



**9. నీరసాధిపతి – కుజుడు :–** యువతీ,యువకులు అద్భుతాలు సాధిస్తారు. మేధారంగంలో యువశక్తి పాత్ర ప్రశంసనీయమవుతుంది. దేశకాలమాన వాతావరణ పరిస్థితుల వల్ల యువశక్తి నిరాశకు గురి అవుతుంది. దుర్వ్యసనాలకు బానిసలవుతారు. పేదరికం మరొక ఆటంకం అవుతుంది. సరియైన అవకాశాలు లభించినవాళ్ళు వాటిని దుర్వినియోగం చేసుకుంటారు. యువశక్తికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం ఇస్తుంది.చాలా రంగాలలో యువత విశేషంగా రాణిస్తుంది.



k k k



www.mulugu.com

## ఆర్థిక, విదేశీ వ్యవహారాలకు అనుకూల శుభసమయాలు

ఆర్థికపరమైన లావాదేవీలు-విదేశీయాన సంబంధిత విషయాలు-ప్రస్తుత సమాజంలో ముఖ్యమైనవి. బ్యాంకు ఎకౌంట్స్ ప్రారంభించడానికి, ఋణము తీసుకొనడానికి, ఆర్థిక ప్రయోజనాలు ఆశిస్తూ దరఖాస్తులు చేయడానికి, మీకు రావలసిన అన్ని రకాల ఆర్థిక ప్రయోజనాలకు మరియు ధనం పెట్టుబడిగా పెట్టడానికి అనువైన శుభసమయాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా విదేశీయాన ప్రయత్నాలకు, అందుకు సంబంధించిన సంభాషణలకు, అప్లికేషన్స్ పూర్తిచేయడానికి శుభసమయాలు ఇవ్వడం జరిగింది. ఇందులో ఇచ్చిన ముహూర్తాలు ఆఫీసు వేళలలో లేవని భావించవద్దు. అందుకు సంబంధించిన సంతకాలు ముహూర్త సమయంలో చేసి ఆఫీసు వేళల్లో సమర్పించవచ్చు.

| తేది | వారము | శుభసమయం | ఆర్థిక వ్యవహారాలకు | విదేశీయాన వ్యవహారాలకు |
|---|---|---|---|---|
| 2013 ఏప్రిల్ 15 | సోమవారం | ఉ.9.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 ఏప్రిల్ 17 | బుధవారం | ఉ.9.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 ఏప్రిల్ 21 | ఆదివారం | ఉ.10.10-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 ఏప్రిల్ 24 | బుధవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 ఏప్రిల్ 28 | ఆదివారం | ఉ.08.30-9.32వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 మే 01 | బుధవారం | ఉ.9.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 మే 04 | శనివారం | ఉ.10.45-11.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 మే 05 | ఆదివారం | ఉ.10.10-11.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 మే 12 | ఆదివారం | ఉ.08.20-09.21వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 మే 13 | సోమవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 మే 15 | బుధవారం | ఉ.06.10-7.12వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 మే 26 | ఆదివారం | ఉ.08.30-9.31వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 మే 29 | బుధవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 మే 30 | గురువారం | ఉ.07.45-08.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 మే 31 | శుక్రవారం | ఉ.06.10-7.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 జూన్ 03 | సోమవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 జూన్ 09 | ఆదివారం | ఉ.08.30-09.32వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 జూన్ 13 | గురువారం | ఉ.07.45-8.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 జూన్ 14 | శుక్రవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 జూన్ 15 | శనివారం | ఉ.10.45-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 జూన్ 16 | ఆదివారం | ఉ08.30-9.32వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 జూన్ 19 | బుధవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 జూన్ 26 | బుధవారం | ఉ.9.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 జూన్ 27 | గురువారం | ఉ.07.45-08.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 జూన్ 29 | శనివారం | ఉ.10.45-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 జూలై 05 | శుక్రవారం | ఉ.09.15-10.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 జూలై 06 | శనివారం | ఉ.10.45-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 జూలై 10 | బుధవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 జూలై 13 | శనివారం | ఉ.10.45-11.12వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 జూలై 19 | శుక్రవారం | ఉ.06.00-06.50వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 జూలై 24 | బుధవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 జూలై 27 | శనివారం | ఉ.10.45-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 జూలై 28 | ఆదివారం | ఉ.08.31-09.32వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 జూలై 29 | సోమవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 ఆగస్టు 01 | గురువారం | ఉ.07.45-08.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 ఆగస్టు 02 | శుక్రవారం | ఉ.09.30-10.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 ఆగస్టు 04 | ఆదివారం | ఉ.08.30-9.25వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 ఆగస్టు 08 | గురువారం | ఉ.07.45-8.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 ఆగస్టు 09 | శుక్రవారం | ఉ.06.00-6.55వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 ఆగస్టు 10 | శనివారం | ఉ.10.45-11.15వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 ఆగస్టు 19 | సోమవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 ఆగస్టు 25 | ఆదివారం | ఉ.08.30-9.32వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 ఆగస్టు 31 | శనివారం | ఉ.10.45-11.18వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 సెప్టెంబరు 01 | ఆదివారం | ఉ.8.30-9.32వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 సెప్టెంబరు 07 | శనివారం | ఉ.10.45-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 సెప్టెంబరు 15 | ఆదివారం | ఉ.08.10-09.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 సెప్టెంబరు 21 | శనివారం | ఉ.10.45-11.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |

mulugu.com

అన్ని గుణములలోకి క్షమాగుణము గొప్పది.

| తేది | వారము | శుభసమయం | ఆర్థిక వ్యవహారాలకు | విదేశీయాన వ్యవహారాలకు |
|---|---|---|---|---|
| 2013 సెప్టెంబరు 22 | ఆదివారం | ఉ.08.30-09.31వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 సెప్టెంబరు 26 | గురువారం | ఉ.11.00-11.50వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 సెప్టెంబరు 29 | ఆదివారం | ఉ.08.30-09.30వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 అక్టోబరు 06 | ఆదివారం | ఉ.08.30-9.32వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 అక్టోబరు 07 | సోమవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 అక్టోబరు 09 | బుధవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 అక్టోబరు 11 | శుక్రవారం | ఉ.09.30-10.18వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 అక్టోబరు 14 | సోమవారం | ఉ.06.00-06.50వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 అక్టోబరు 24 | గురువారం | ఉ.07.45-08.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 అక్టోబరు 26 | శనివారం | ఉ.10.45-11.20వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 నవంబరు 01 | శుక్రవారం | ఉ.06.10-07.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 నవంబరు 07 | గురువారం | ఉ.07.45-08.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 నవంబరు 08 | శుక్రవారం | ఉ.09.30-10.15వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 నవంబరు 09 | శనివారం | ఉ.10.45-11.24వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 నవంబరు 13 | బుధవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 నవంబరు 15 | శుక్రవారం | ఉ.09.30-10.18వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 నవంబరు 20 | బుధవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 నవంబరు 22 | శుక్రవారం | ఉ.6.10-07.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 నవంబరు 23 | శనివారం | ఉ.10.45-11.20వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 నవంబరు 25 | సోమవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 నవంబరు 28 | గురువారం | ఉ.07.45-8.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 నవంబరు 29 | శుక్రవారం | ఉ.09.30-10.18వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 డిసెంబరు 01 | ఆదివారం | ఉ.08.30-9.32వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 డిసెంబరు 05 | గురువారం | ఉ.07.45-8.20వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 డిసెంబరు 07 | శనివారం | ఉ.10.45-11.20వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 డిసెంబరు 09 | సోమవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 డిసెంబరు 12 | గురువారం | ఉ.07.45-8.41వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 డిసెంబరు 19 | గురువారం | ఉ.7.45-8.42వ | ఆర్థిక వ్యవహారాలకు | |

| తేది | వారము | శుభసమయం | ఆర్థిక వ్యవహారాలకు | విదేశీయాన వ్యవహారాలకు |
|---|---|---|---|---|
| 2013 డిసెంబరు 20 | శుక్రవారం | ఉ.9.40-10.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 డిసెంబరు 22 | ఆదివారం | ఉ.08.10-09.10వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 డిసెంబరు 25 | బుధవారం | ఉ.09.15-10.11వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2013 డిసెంబరు 28 | శనివారం | ఉ.10.45-11.10వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2013 డిసెంబరు 30 | సోమవారం | ఉ.09.15-10.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జనవరి 02 | గురువారం | ఉ.07.45-08.41వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జనవరి 03 | శుక్రవారం | ఉ.06.10-7.15వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జనవరి 05 | ఆదివారం | ఉ.08.30-9.12వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జనవరి 06 | సోమవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జనవరి 10 | శుక్రవారం | ఉ.06.00-06.50వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జనవరి 13 | సోమవారం | ఉ.09.15-10.18వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 జనవరి 17 | శుక్రవారం | ఉ.09.45-10.15వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జనవరి 18 | శనివారం | ఉ.10.45-11.20వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 జనవరి 29 | బుధవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 జనవరి 31 | శుక్రవారం | ఉ.09.45-10.15వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 ఫిబ్రవరి 01 | శనివారం | ఉ.10.45-11.24వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 ఫిబ్రవరి 02 | ఆదివారం | ఉ.08.30-9.30వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 ఫిబ్రవరి 12 | బుధవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 ఫిబ్రవరి 27 | గురువారం | ఉ.08.00-8.50వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 మార్చి 03 | సోమవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 మార్చి 05 | బుధవారం | ఉ.06.00-06.50వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 మార్చి 14 | శుక్రవారం | ఉ.09.45-10.15వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 మార్చి 21 | శుక్రవారం | ఉ.09.40-10.18వ | ఆర్థిక వ్యవహారాలకు | |
| 2014 మార్చి 26 | బుధవారం | ఉ.09.15-10.11వ | | విదేశీ వ్యవహారాలకు |
| 2014 మార్చి 27 | గురువారం | ఉ.07.45-8.41వ | | విదేశీ వ్యవహారాలకు |

k k k



mulugu.com

www.mulugu.com

### శంభో మహాదేవ

# నవగ్రహ సంచార భాష్యాలు-2013-2014

## జరగబోవు సంఘటనలు

- తిరుమలలో పుష్కలంగా నీరు, తీరనున్న భక్తుల ఇక్కట్లు.
- అమెరికా ఆర్థిక వ్యవస్థ ఈ సంవత్సరం కూడా బాగుపడే సూచనలు లేవు. మరింత కష్టాలు.
- లోక్ సభకు మధ్యంతర ఎన్నికల సూచన.
- ప్రధాని మన్మోహన్ సింగ్ జాతకం తిరోగమనంలో ఉంది.
- ఉగ్రరూపం దాల్చనున్న తెలంగాణా ఉద్యమం - ప్రత్యేక తెలంగాణా వస్తుంది.
- అమెరికాకు వ్యతిరేకంగా ప్రపంచదేశాల దృష్టి - మోసపూరిత విధానాలతో ప్రజాస్వామ్య విఘాతానికి పాల్పడుతుంది.
- కాంగ్రెస్ పార్టీకి క్షీణదశ ప్రారంభమవుతుందని గతంలో చెప్పడం జరిగింది. ఆ క్షీణదశ మరింత కొనసాగుతుంది.
- గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్రమోడీ గ్రహస్థితి బాగుంది. (ఆరోగ్యపరమైన జాగ్రత్తలు అవసరం.)
- ఇండోనేషియో, సుమత్ర దీవులకు తొలగని ముప్పు (2013-2014).
- ప్రకృతి ముందు మానవుడు బలహీనుడని మరోసారి ఋజువవుతుంది. భూకంపం, భూచలనం. దయలేని సూర్యుడు. సముద్రం ప్రపంచ వ్యాపితంగా పెనుకష్టాలకు, విషాదాలకు కారణం అవుతుంది. ఉల్కాపతనాలు, జలబీభత్సాలతో అతలాకుతలం - భూసూక్తం పఠించాలి. దైవ ప్రార్థనలు ఆధ్యాత్మిక మార్గమే పరిష్కారాలు.
- ప్రధాన నగరాల్లో ఉగ్రవాద చర్యలు - భూకంపాలు.
- పశ్చిమదేశాలకు వ్యతిరేకంగా పరిస్థితులు ఏర్పడతాయి - అరబ్ దేశాలలో నిరసనలు.
- కోస్తాతీర పట్టణాలకు పొంచి ఉన్న ప్రమాదాలు.
- సముద్రం ఉగ్రరూపం దాలుస్తుంది.
- క్రీడాకారుల భద్రత విషయంలో విశేష జాగ్రత్తలు అవసరం.
- బి.జె.పి.కి మంచి రోజులు - అంతర్గత కలహాలు.
- రోహిత్, రైనా, కోహ్లీ, అశ్విన్, పూజారా, భరత్ కుమార్‌లు చక్కగా రాణిస్తారు. సచిన్‌కు ప్రత్యేక ఖ్యాతి.
- ఆశ్చర్యం కలిగించే నూతన కుంభకోణాలు బయటపడతాయి.
- అరబ్ దేశాలలో అధిక ధరలు, నిరుద్యోగం అధికమవుతాయి.
- అధికరేట్ల వలన సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అగ్నిపరీక్షాకాలం.
- విద్యుత్ రాక - ప్రాణం పోక - భగవంతుడికే తెలియాలి. (ఆంధ్రప్రదేశ్)
- నకిలీ అధికారుల హల్‌చల్.
- పత్తిబరువు బహుతేలిక (రేటు తక్కువగా ఉంటుంది.)
- శ్రీశైల ఖ్యాతి పెరుగుతుంది. పెరగనున్న భక్తుల రద్దీ.
- కష్టాల కడలిలో - ఈ సంవత్సరం కూడా ప్రకృతి బీభత్సాలే.
- కిడ్నాపుల పర్వం సర్వసాధారణమవుతుంది.
- ముస్లిం దేశాలలో పశ్చిమ అగ్రరాజ్యాల జోక్యాన్ని తీవ్రంగా వ్యతిరేకించే పరిస్థితులు గోచరిస్తున్నాయి.
- డ్రగ్స్ వ్యాపారం బహిరంగం - (డ్రగ్స్ సర్వత్రా లభ్యం).
- యువతీ, యువకుల ప్రవర్తన, అలవాట్లు దేశానికి పెనుశాపం.
- భారీ కుంభకోణాలు బయటపడతాయి - ప్రముఖుల అరెస్టులపర్వం కొనసాగుతుంది.
- దేవాలయాల్లో కుంభకోణాలు - అవినీతి పరాకాష్టకు చేరుతుంది.
- ప్రవాస భారతీయులకు కష్టకాలం.
- ఈ సంవత్సరం వ్యభిచార భాగోతాలు అధికం.
- హైదరాబాద్‌లో ఉగ్రవాదుల బెడద - సంచలనం.
- పశ్చిమ ఆసియా, ఉత్తర ఆఫ్రికా దేశాలలో తిరుగుబాటు కూటములు ఏర్పడతాయి.
- వై.యస్.ఆర్.సి.పి.లోకి వలసలు కొనసాగుతాయి.
- పాదయాత్రలలో లాభపడేది వై.యస్.ఆర్.సి.పి.నే.
- కాశ్మీర్‌లో భారత్ వ్యతిరేక ఉద్యమాలు ఊపందుకుంటాయి.
- రక్షణ క్షిపణుల తయారీలో అమెరికాకు దీటుగా చైనా.
- ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం సవతి తల్లి ప్రేమ. నోరులేని నాయకులు.
- ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు బెనింగో అవినో ప్రాణాలకు ముప్పు.

mulugu.com

**తనలాగే అందరినీ చూసే మంచిగుణాలు కలిగినవాడే పండితుడు.**

- ఇరాక్‌లోని పట్టణాలలో ఉగ్రవాదుల ఘాతుకానికి ప్రజల ప్రాణాలు గాలిలో.
- సముద్ర ప్రమాదాలు, ఓడలకు నష్టం, ఓడల దొంగతనాలు, సముద్రపు దొంగల భీభత్సాలు అధికమవుతాయి.
- ఒకే రోజులో డజనుకు పైగా జపాన్‌లో భూప్రకంపనలు.
- ఆంధ్రప్రదేశ్ రైతుకు ప్రపంచస్థాయి గుర్తింపు.
- ప్రపంచదేశాలకు పాకనున్న ఇస్రో ఘనత.
- అమెరికా శ్వేత సౌధంలో భారతీయుల ఘనత.
- ఫీజ్ రీయంబర్స్‌మెంట్ రావణకాష్టమే అవుతుంది.
- ప్రతికూల వాతావరణం వల్ల పంటలకు నష్టం – పంజాబ్ రాజకీయాలలో సంక్షోభం.
- ఆర్గానిక్ ఉత్పత్తులకు ఆంధ్రప్రదేశ్‌లో పెరగనున్న గిరాకీ.
- కలకలం రేపనున్న జైళ్ల సిబ్బంది అకృత్యాలు – ప్రభుత్వంలో ప్రకంపనలు.
- మరింత పెరగనున్న మనీ సర్క్యులేషన్ మోసాలు.
- మితిమీరనున్న తాలిబాన్ల ఆగడాలు – పైశాచిక విజృంభణలు.
- ఐ.పి.యస్.ల మధ్య రాజుకున్న వివాదాలు చిలికి చిలికి గాలివానలు.
- క్రమశిక్షణ గాడితప్పనున్న ఐ.పి.యస్.లు, ఐ.ఏ.యస్‌లు.
- రైళ్ళ నుంచి పొగలే కాదు మంటలు కూడా నిత్యకృత్యమే.
- చైనాలో ఉన్నత వర్గాలలో అంతర్గత సమస్యలు, భూకంపం, జాతుల మధ్య వైరం ఏర్పడే అవకాశం ఉంది.
- ప్రకృతి చికిత్సకు ఇది శుభ సంవత్సరం.
- పాకిస్థాన్ రాజకీయ వ్యవస్థలో తిరిగి కల్లోలం, సంక్షోభం.
- విద్యార్థుల ఆత్మహత్యలు ఎక్కువ కానున్న సంవత్సరమిది.
- విజయనామ సంవత్సరంలో కూడా రైతుకు ఎరువుల కొరతే, విత్తనాల కొరతే.
- ఇండోనేషియా, చైనాలలో భూకంపం వల్ల అపార నష్టం– ఆఫ్ఘనిస్తాన్‌పై ప్రకృతి కన్నెర్ర.
- వివాదాలకు నిలయాలుగా సాంఘిక, సంక్షేమ హాస్టళ్లు.
- ప్రసిద్ధి చెందిన మిఠాయి దుకాణాలలో కల్తీ వార్తల కలవరం.
- చైనా వాణిజ్య మంత్రి చెన్‌డెమింగ్‌కు ప్రపంచస్థాయి ఖ్యాతి.
- బ్యాంకు షేర్లకు నష్టాలు, లోహ షేర్లకు లాభాలు.
- స్వర్ణాంధ్రప్రదేశ్ కాదు నేరాంధ్రప్రదేశ్‌గా మారనున్న రాష్ట్రం.
- తాను రబ్బర్ స్టాంప్ కాదని చెప్పనున్న రాష్ట్రపతి.
- మరణశిక్ష రద్దు ఆలోచనాదిశగా భారత్ చట్టాలు.
- ఇరాన్, సిరియా దేశాలతో పశ్చిమ ఆసియా వ్యవహారాలు పూర్తిగా అదుపు తప్పుతాయి.
- పి.యం. ప్రెసిడెంట్ ఆఫీస్‌ల మధ్య సమన్వయలోపం – అధికారుల అవస్థ.
- మాజీ ప్రధానులను అప్రతిష్ఠ పాలు చేయించే దిశగా కేంద్రం కుట్ర.
- మరింత పదునెక్కనున్న సమాచార చట్టం.
- దివాలా దిశగా ఆప్కో పరిశ్రమ.
- పబ్‌లలో విచ్చలవిడి శృంగారం, ప్రముఖుల పిల్లలే దోషులు.
- సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్ రంగాలలో అనుకూల పరిస్థితులు.
- ముందు ముందు ఇంకా వివాదంగా మారనున్న వాన్‌పిక్.
- ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్ఫుటం కానున్న నిఘా వైఫల్యం పబ్లిక్ ప్లేస్‌లలో భద్రత శూన్యం.
- గ్రేటర్‌లో ప్రతి కొనుగోలు గోల్‌మాల్.
- కోట్ల రూపాయల మోసాలు కూడా ఆన్‌లైన్‌లోనే – పోలీసులూ.. శ్రద్ధ వహించండి.
- ముంబాయి దాడులలో పాక్ పాత్రపై లభించనున్న ఖచ్చితమైన ఆధారాలు.
- వివిధ దేశాలలో రాయబార కార్యాలయాలకు రక్షణ కరువు.
- అంతులేని బంగారం ధరలకు సామాన్యుడు విలవిల.
- రైలు ప్రమాదాలు భారత్‌లో సర్వసాధారణంగా మారతాయి.
- కరుణలేనిది వరుణుడే కాదు అగ్నిదేవుడు కూడా ఆయనకు తోడే.
- అన్ని కాలుష్యాలను మించిపోనున్న జలకాలుష్యం దెబ్బ.
- ప్రధాని అభ్యర్థులుగా ఎన్‌డిఎలో మోడీ, నితిష్ భగ్గుమనే స్పర్థలు.
- విజృంభించనున్న (మరోసారి) పోలియో వైరస్.
- టి.డి.పి.లో క్రియాశీలక పాత్ర పోషించనున్న నారా లోకేష్.
- రష్యా అధ్యక్షుడు పుటిన్‌కు కష్టకాలం – అధిగమించలేని సమస్యలు.
- సైబర్ నేరాలకు కొలంబియా, బెంగళూరు, హైదరాబాదులే కేంద్రాలు.
- వందలాదిమంది ప్రాణాలతో కల్తీ కల్లు చెలగాటం.
- శ్రీనివాసుని ఉగ్రరూపం బయల్పడే సంవత్సరం ఇది.
- ఈ విజయనామ సంవత్సరంలో వెండి ధర విజయబాటే.
- వాల్‌మార్ట్‌కు పెను సవాళ్లు – ఇరాన్, ఆస్ట్రేలియాలలో 'భూ' ప్రకంపనలు.
- కాలుష్య కాసారాలుగా భాగ్యనగర చెరువులు.

**అన్నిటికీ మనస్సే మూలం. మనస్సు స్వచ్ఛంగా ఉంటే ఎదుటివారు మంచివారుగా కనబడతారు. మనస్సు పాప పంకిలమైతే ఎదుటివారు దుర్మార్గులుగా తోస్తారు.**



mulugu.com

- ⇨ పెట్రోల్ ధరలకు సమానంగా ఉల్లిధర, కొన్ని కూరగాయలు.
- ⇨ సంవత్సరం మొత్తం వెంటాడనున్న జలవిద్యుత్ కొరత.
- ⇨ చాలామంది కేంద్రమంత్రులకన్నా శరద్‌పవార్ జాతకం ఈ సంవత్సరం బాగుంది.
- ⇨ జంతువుల నుండి సోకే వ్యాధులు భారత్‌లో అధికమవుతాయి.
- ⇨ జైలు అధికారులకు, పోలీసులకు ఖైదీల చేతిలో విమానం మోతలే.
- ⇨ వై.యస్. జగన్ భవిష్యత్‌కు ఢోకాలేదు జాతకం అనుకూలంగా మారుతోంది.
- ⇨ ఐ.ఎ.యస్., ఐ.పి.యస్. అధికారులకు హైకోర్టు అక్షింతలు నిత్య కృత్యం.
- ⇨ ప్రపంచదేశాల్లో అనివార్యం కానున్న అణు సంక్షోభాలు.
- ⇨ విపత్తు నిర్వహణా సంస్థల వైఫల్యం - భారత్‌లో ఘోరకలి.
- ⇨ శాసనసభల, పార్లమెంట్ చట్టసభలలో భద్రతా ప్రమాణాలకు తిలోదకాలు.
- ⇨ ఎరువుల అక్రమ మళ్ళింపులో ప్రముఖుల పేర్లు, అనివార్య సంఘటనలు వివాదాస్పదం.
- ⇨ సమస్యలలో రాష్ట్ర ప్రజలు, ఢిల్లీలో నాయకులు ఈ సంవత్సరం అంతా ఇదే చోద్యం.
- ⇨ ఆర్థిక సంస్కరణల విషయాలలో చైనా దూకుడు అమెరికా వెనుకంజ.
- ⇨ ఉత్తరాఖండ్, ఉత్తరాంచల్‌లో బీభత్స భయానక వాతావరణం, ప్రకృతి వైపరీత్యాలు.
- ⇨ బి.టి. విత్తనాల వాడకం వల్ల ప్రమాదకర సంకేతాలు బయల్పడతాయి.
- ⇨ మంత్రులు, ఐ.ఏ.యస్. ఆఫీసర్స్ మధ్య తెరలేవనున్న ప్రచ్ఛన్న యుద్ధం.
- ⇨ ఇంకా కునారిల్లనున్న అన్ని చేతి వృత్తులు (ప్రభుత్వ సహకారం నిల్).
- ⇨ అమెరికాలో నిరుద్యోగం మరింత పెరుగుతుంది.
- ⇨ ఒబామా వైపే అమెరికన్ల మొగ్గు.
- ⇨ చిలికి చిలికి గాలివానగా బొగ్గు కుంభకోణం.
- ⇨ క్రిష్ణా, గోదావరులకు వరదలు - వందలాది గ్రామాలు జలదిగ్బంధం.
- ⇨ ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల సంస్థలకు పెద్దపీట.
- ⇨ సిరియా రాజధాని డమాస్కస్‌లో నరమేధం - శవాల గుట్టలు.
- ⇨ పసుపు పంటను నమ్మిన రైతుకు గడపంతా పచ్చే (మంచిరోజులు).
- ⇨ సౌరవిద్యుత్ ఉత్పత్తి దిశగా భారత్ అడుగులు, పరిశోధనలు.
- ⇨ పాకిస్థాన్, చైనాలతో భారతదేశానికి సరిహద్దు వివాదాలు శృతిమించి రాగాన పడతాయి - సరిహద్దులలో అప్రమత్తత, ఉద్రిక్త పరిస్థితి సూచిస్తోంది.
- ⇨ శ్రీలంకతో చెలిమి, ఇదే భారత్‌ను దెబ్బతీసే చైనా వ్యూహం.
- ⇨ కటకటాల్లోకి కొందరు కర్ణాటక యం.పి.లు.
- ⇨ వికటించనున్న యు.పి.ఎ. సంస్కరణలు.
- ⇨ పోలీసుల సమర్థతా పరీక్షకు పెనుసవాళ్ళు ఎదురయ్యే సంవత్సరం ఇది.
- ⇨ లష్కరే తోయిబా, హాజీ సంస్థలకు చెందిన ఉగ్రవాదులు హైదరాబాద్‌లో మకాం.
- ⇨ ఉపాధ్యాయ వృత్తికే కళంకం తెచ్చే ఉపాధ్యాయుల పట్ల పారాహుషార్.
- ⇨ బ్యాంకులలోనే కాదు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులలో బయటపడనున్న నోట్ల కట్టలు.
- ⇨ ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్‌లలో బెడిసికొట్టనున్న శాంతి ప్రయత్నాలు.
- ⇨ విదేశాలలో చదువుకునే భారతీయ విద్యార్థులకు తప్పని కష్టాలు.
- ⇨ భారత్ నౌకలపై సముద్రపు దొంగల బీభత్స విలయ తాండవం.
- ⇨ చేతులెత్తనున్న ఒక పెద్ద ఫైనాన్స్ కంపెనీ (తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్) ప్రజల నెత్తిన శఠగోపం.
- ⇨ గ్యాస్ బండల సరఫరాకు దొంగదెబ్బలు 1000 రూ॥లు దాటనున్న వైనం.
- ⇨ బ్రహ్మపుత్రానదికి వరద ముప్పు, అస్సాంలో దుర్మరణాలు.
- ⇨ అనకొండలే కాదు ఆర్.టి.సి. బస్సులూ బుసలు కొడతాయి.
- ⇨ సర్‌చార్జీలేని వస్తువుందంటే అది అతిశయోక్తే అవుతుంది.
- ⇨ డబ్బింగ్ సినిమాలకు ఈ సంవత్సరం తెలుగులో నిరాదరణ ఎదురవుతుంది.
- ⇨ తెలుగు చలనచిత్ర పరిశ్రమలో మాత్రమే విజయాలుంటాయి.
- ⇨ దిగ్భ్రాంతికి గురిచేయనున్న హిట్స్‌లో ఒక చిన్న బడ్జెట్ సినిమా.
- ⇨ మహానేతల చేతులకు కూడా బొగ్గుమసి.
- ⇨ ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు గుర్తింపు వచ్చే సంవత్సరం ఇది.
- ⇨ బయల్పడనున్న సముద్రగర్భ గనుల కుంభకోణాలు.
- ⇨ తీవ్రరూపం దాల్చనున్న ఇంజనీరింగ్ పట్టభద్రులకు ఉపాధి.
- ⇨ అధ్వాన్నంగా మారనున్న బిటెక్, ఇంజనీరింగ్ చదువు.(ఆంధ్రప్రదేశ్‌లో)
- ⇨ విశ్వవ్యాపితంగా గణపతి మహిమలు, ఉత్సవాలు.
- ⇨ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో పూర్తిగా బలహీనపడే సూచనలు ఉన్నాయి.
- ⇨ తమిళనాట లంకేయులపై దాడి అంతర్జాతీయంగా తీవ్రపరిణామాలు.
- ⇨ ఈ సారి నోబెల్ బహుమతి గ్రహీత భారతీయుడు.
- ⇨ కాంగ్రెస్ సీనియర్ నేత వీరభద్రసింగ్ జాతకం తిరోగమనంలో ఉంది.
- ⇨ బి.జె.పి. అధ్యక్షుడు గడ్కరీకి పదవి గండం తప్పనిసరి.
- ⇨ ఈ సంవత్సరమంతా వార్తలలో కేజ్రీవాల్ - భద్రతాపరమైన జాగ్రత్తలు అవసరం.

**ధనవంతునికి అహంభావము కూడా అలంకారమై వర్ధిల్లుతుంది. (ఇది కలియుగంలో లోక నీతి)**

mulugu.com

- ⇨ మంచికైనా, చెడుకైనా ఈ సంవత్సరం వార్తలలోని దేశాలు రెండే ! (చైనా, పాకిస్థాన్)
- ⇨ డెంగ్యూ వ్యాధి విజృంభిస్తుంది. చేతులెత్తేయనున్న ప్రభుత్వాలు.
- ⇨ వివాదాస్పదంగా సెన్సార్ బోర్డ్ నిర్ణయాలు.
- ⇨ అమెరికాలో భారతీయులపై ఎక్కువకానున్న ఘాతుకాలు.
- ⇨ జన్యుమార్పిడి పంటలపై ప్రభుత్వ ఆంక్షలు.
- ⇨ ఇజ్రాయెల్, పాలస్తీనాల మధ్య నిత్య ఘర్షణలు.
- ⇨ అష్టకష్టాలలో ఆంధ్రప్రదేశ్-ప్రజల కష్టాలు దేవుడికే ఎరుక.
- ⇨ అమెరికాలో ప్రకృతి భీభత్సాలు సంభవిస్తాయి. -ఫ్లోరిడాకు ముందు జాగ్రత్తలు అవసరం.
- ⇨ కల్తీసారాకు మూకుమ్మడి మరణాలు.
- ⇨ ఈ సంవత్సరం సైబర్ క్రైమ్ నేరాలు అధికం.
- ⇨ బ్యాడ్మింటన్‌లో చైనా విజయ పరంపర.
- ⇨ వాడవాడలా పాకనున్న సాయిలీలామృతం.
- ⇨ యడ్యూరప్పతో బిజెపికి తలనొప్పి (కర్ణాటకం)
- ⇨ అండమాన్, నికోబార్, తమిళనాడులలో భూప్రకంపనలు.
- ⇨ కర్ణాటకలో శ్రీ దేవెగౌడ, యడ్యూరప్పలకు ప్రతికూల సంఘటన.
- ⇨ జై ఆంధ్ర ఉద్యమం ప్రారంభం.
- ⇨ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి చేదు అనుభవాలు.
- ⇨ నకిలీ నగలే శ్రేయస్కరం - (డబ్బులు-ఆరోగ్యము దక్కుతాయి.)
- ⇨ హిజ్రాల దాడులు సంచలనమవుతాయి.
- ⇨ క్రికెటర్ అంబటి రాయుడికి అఖండ భవిష్యత్తు.
- ⇨ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాజయం.
- ⇨ క్రీడలలో క్షుద్ర రాజకీయాలు చోటు చేసుకుంటాయి - బ్యాడ్మింటన్‌లో రాజకీయాలు బజారున పడతాయి.
- ⇨ తెలంగాణా వస్తుంది. ఉద్యమం రూపురేఖలు మారతాయి.
- ⇨ కాంగ్రెస్‌లో తెలంగాణా చీలిక.
- ⇨ కేంద్రంలో మధ్యంతర ఎన్నికలు.
- ⇨ భారత క్రికెట్ టీం రాణిస్తుంది.
- ⇨ యు.పి.ఎ. తిరిగి అధికారంలోకి రాదు.
- ⇨ జంటనగరాలలో శాంతిభద్రతల సమస్య.
- ⇨ ఇండోనేషియా మరియు సమీప దీవుల్లో భూకంపం, సముద్రం అల్లకల్లోలం.
- ⇨ సచిన్ టెండూల్కర్‌పై విమర్శల పర్వం.
- ⇨ మయన్మార్‌లో భూకంపం.
- ⇨ అష్టకష్టాలలో ఆంధ్రప్రదేశ్.
- ⇨ రాష్ట్రంలో మధ్యంతర ఎన్నికలు.
- ⇨ బియ్యం, నూనెల ధరలు నక్షత్రాలను దాటి అంతరిక్షంలోకి వెళ్తాయి. (అధిక ధరలు కలిగి ఉంటాయి.)
- ⇨ బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ జాతకంలో రాజయోగం నడుస్తోంది.
- ⇨ వివాదాస్పద చిత్రాలు అధికమవుతాయి - సెన్సార్ బోర్డ్‌పై విమర్శలు వస్తాయి.
- ⇨ కర్నాటకలో రాజకీయ అనిశ్చితి.
- ⇨ ఎన్నడూలేని నీటి కటకట- దాహార్తిలో ఆంధ్రప్రదేశ్.
- ⇨ మహారాష్ట్రలో విషాద దినాలు.
- ⇨ ఎర్రచందనం స్మగ్లింగ్ అధికమవుతుంది. (గత సంవత్సరం చెప్పిన ఈ జోస్యంలో మార్పులేదు.)
- ⇨ మహిళలపై ఆత్యాచారాలు, కిడ్నాప్‌లు యధాతధం. ( గత సంవత్సరం చెప్పిన ఈ జోస్యంలో మార్పులేదు.)
- ⇨ యు.పి.ఎ. ప్రభుత్వానికి మమతా బెనర్జీ వల్ల ఇబ్బందులు కొనసాగుతాయి.
- ⇨ ములాయాంసింగ్ వల్ల కాంగ్రెస్‌కు చిక్కులు.
- ⇨ ఎన్.డి.ఎ.కు మంచిరోజులు
- ⇨ మహేంద్రసింగ్ ధోనీకి ప్రతికూల కాలం.
- ⇨ ఆలయాలలో చోరీలు, ఆన్‌లైన్ మోసాలు.
- ⇨ ఆంధ్రరాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులు
- ⇨ సమస్యల వలయంలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ.
- ⇨ తమిళనాడులో డి.ఎం.కె.కు గడ్డుకాలం
- ⇨ బిజెపిలో ఆధిపత్యపోరు.
- ⇨ మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు, జాగ్రత్తలు. సమర్థవంతంగా అమలు అవుతాయి.
- ⇨ తమిళనాడులో డి.ఎం.కె.కు గడ్డుకాలం

**ఏ వ్యక్తి జాతకం నందు ఆయుః ప్రమాణం పరిశీలించలేదు.**



mulugu.com



## ములుగు సిద్ధాంతి రుద్రాక్ష ఎంపోరియం

మహిమాన్వితమైన రుద్రాక్ష, గోళాకారము కలిగిన ఫలము. మొక్క విత్తనము. దీనికి ఒక వైపు నుండి మరో వైపునకు ప్రకృతి సిద్ధమైన ధారలుంటాయి. ఈ ధారలనే ముఖములంటారు. రుద్రాక్ష ముఖాల సంఖ్య దానిమీద ఏర్పడే ధారలను బట్టి వివిధ రకాలుగా పేర్కొంటారు. ఒక్కొక్క తరహా రుద్రాక్షని ఒక్కొక్క దేవతా స్వరూపానికి ప్రతీకగాను, ఒక్కొక్క అద్భుతగుణం ఉన్నట్లు పురాణ గ్రంథాలలో చెప్పబడింది. రుద్రాక్ష పవిత్రత పట్ల ఎవ్వరికీ అపనమ్మకం లేదు కానీ! వచ్చిన చిక్కల్లా సరియైన రుద్రాక్ష ఏది? అది ఎక్కడ లభిస్తుంది అన్నదే! వంద సంవత్సరములకు పైగా శైవసంబంధిత క్రతువుల పరిజ్ఞానం, రుద్రాక్షలపట్ల స్పష్టమైన అవగాహన ఉన్నటువంటి ములుగు వంశంవారు **ప్రఖ్యాత జ్యోతిష్య శాస్త్రవేత్త, శైవహోమక్రతుబ్రహ్మ పండిట్ శ్రీ ములుగు రామలింగేశ్వర వరప్రసాదు** గారు అందరికీ సుపరిచితమే ! ఎన్నోవేల జ్యోతిష్య ఫలితాలు చెప్పి ప్రజాభిమానం చూరగొన్న శ్రీ ములుగు సిద్ధాంతిగారు ప్రజలకు స్వచ్ఛమైన రుద్రాక్షలు అందజేయాలనే సంకల్పంతో ఈ **“ ములుగు సిద్ధాంతి రుద్రాక్ష ఎంపోరియం”** స్థాపించడం జరిగింది. ప్రజలు, ప్రకటనలు చూసి మోసపోకుండా వారికి స్వచ్ఛమైన రుద్రాక్షలు అందజేయడం మా లక్ష్యం.

**స్వచ్ఛమైన అన్ని ముఖాల రుద్రాక్షల కొరకు-**

**ములుగు సిద్ధాంతి రుద్రాక్ష ఎంపోరియం**

నారాయణ నాయక్ కాంప్లెక్స్, 2వ అంతస్తు, సుల్తాన్ బజార్, కోఠి, హైదరాబాదు.

**ఫోన్. 040-24750274, 9849453449, 9440927795**

## శుభప్రద కంకణాలు - శక్తివంతమైనవి

1) అష్టగణపతి పీఠం : వాస్తు దోషాలు నశిస్తాయి. అనవసర వివాదాలు పోతాయి.

2) ఇంద్రాణి రూపు : రూపును మెడలో ధరించాలి. శుభప్రదం, శుక్ర గ్రహ దోషం పోయి సౌఖ్యం కలుగుతుంది. స్త్రీ సంబంధిత సమస్యలు ఉపశమిస్తాయి.

3) కాలభైరవ రూపు : మెడలో ధరించాలి. శని దోషం పోయి జనాకర్షణ ఏర్పడుతుంది.

4) మేధా దక్షిణామూర్తి రూపు : రూపును మెడలో ధరించాలి. జ్ఞాపకశక్తి పెరుగుతుంది. విద్యాభివృద్ధి కలుగుతుంది. మనశ్శాంతి ఏర్పడుతుంది. విద్యార్థినీ విద్యార్థులకు ఉత్తమమైనది.

5) శక్తి కంకణం : వృత్తిలో స్థిరత్వం, మనోబలం, మనశ్శాంతి, విరోధాలు తగ్గుతాయి. విద్యా రంగంలో మంచి స్థితి.

6) పాశుపత కంకణం : ఉద్యోగప్రాప్తి - వివాహప్రాప్తి - ఆరోగ్యప్రాప్తి - విఘ్నాలు నశిస్తాయి.

7) మహాపాశుపత కంకణం : శక్తివంతమైనది. ఉత్తమమైనది. త్రిశూలం ఆకారంలో ఉంటుంది. తిరుగులేని శక్తి కలిగినది అని పండితులు చెబుతారు.

8) సౌర కంకణం : రవిగ్రహ దోషం పోతుంది. దీర్ఘకాలిక వ్యవహారాలు పరిష్కారం.

9) కుబేర కంకణం : మంచి శకునం - డబ్బులు దాచే చోట, వ్యాపార ప్రదేశంలో ఉంచటం వల్ల మంచి జరుగుతుంది. దీనినే అక్షయ కంకణం అని కూడా అంటారు.

---

**వివరాలకు : వి. ఉమాదేవి** - ఆదిత్య హోటల్ ఎదురుగా, 3వ లైను, బ్రాడీ పేట, గుంటూరు - 6. ఫోన్ : 0863 - 2354252, సెల్ : 9394117003, 9849238958

**శ్రీ శివజ్యోతి జ్యోతిషాలయం -** 2వ అంతస్థు, నారాయణ్ నాయక్ కాంప్లెక్స్, గాంధీ జ్ఞానమందిర్ వెనుక, కోఠి సెంటర్, హైదరాబాద్ - 500 095. ఫోన్ : 040 - 24758435, సెల్ : 9440927795

www.mulugu.com